www.siridaily.com
RNI TG TEL/ 26/A0381
సిరి
People's Voice వార్తపత్రిక
సోమవారం
06-04-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 105
MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 5

# కదిలిన యంత్రాంగం

## సిరి కథనానికి స్పందించిన అధికారులు




5

వెల్దుర్తి,ఏప్రిల్ 05 (సిరి న్యూస్): అద్దె భవనం అరకొర వసతులు ఆరెగూడెం గ్రామపంచాయతీలో అని ఏప్రిల్ ఒకటవ తేదీన సిరి వార్త పత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన అధికారులు వెల్దుర్తి మండలంలోని ఆరెగూడెం గ్రామంలో స్లాబ్ దశలో ఆగిపోయిన గ్రామపం చాయతీ భవనాన్ని అధికారులు సదర్ కాంట్రాక్టర్ చే తిరిగి పున ప్రారంభించారు.




# తెల్లాపూర్‌లో అక్రమ షెడ్ల రాజ్యం!

## షెడ్ల పేరిట భారీ దందా.. అధికారుల మౌనం

- కుప్పలు తెప్పలుగా అక్రమ భారీ షెడ్లు
- ఒక్కోటి 500 నుంచి 1000 గజాల్లో నిర్మాణాలు
- అధికారుల జేబులు నిండి..ప్రభుత్వ ఆదాయానికి గండి
- కూల్చివేతల నాటకం..మళ్లీ నిర్మాణాలు
- హెచ్ఎండీఏ పర్మిషన్ అంటూ అధికారుల వాదనపై అనుమానాలు
- రాజకీయ అండదండలపై అనుమానం

3

తెల్లాపూర్ ప్రాంతంలో ఎక్కడపడితే అక్కడ భారీ అక్రమ షెడ్ల నిర్మాణాలు విపరీతంగా పెరుగుతున్నాయి. ముఖ్యంగా జనావాసాల మధ్యలో, కమర్షియల్ జోన్లలో, ప్రధాన రహదారుల పక్కన కుప్పలు తెప్పలుగా షెడ్లు నిర్మించబడుతున్నా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఒక్కో షెడ్‌ను 500 నుంచి 1000 గజాల విస్తీర్ణంలో నిర్మిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. భారీ స్థాయిలో నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం మరింత అనుమానాలకు తావిస్తోంది. అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం గండిపడుతుండగా, కొందరు అధికారుల జేబులు మాత్రం నిండుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో అధికారులు తూతూ మంత్రంగా కొన్ని అక్రమ షెడ్లను కూల్చివేసినప్పటికీ, అదే ప్రదేశాల్లో మళ్లీ నిర్మాణాలు జరగడం స్థానికులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. అధికారుల కళ్ల ముందే నిర్మాణాలు జరుగుతున్నా, ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక కారణాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కూల్చివేతలు కేవలం చూపు కోసం మాత్రమే చేస్తున్నారా అనే విమర్శలు వినిపిస్తున్నాయి.

- రామచంద్రపురం, (సిరి న్యూస్)



2

## ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

# జన్మదిన వేడుకలు

- హత్నూరలో పార్టీ శ్రేణుల భారీ హంగామా
- కేకులు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు
- బాణాసంచా మోతలతో మార్మోగిన పురవీధులు

హత్నూర, (సిరి న్యూస్): మాజీ మంత్రి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి జన్మ దిన వేడుకలు ఆదివారం నియోజకవర్గవ్యాప్తంగా ఘ నంగా జరిగాయి. అందులో భాగంగా హత్నూర మండల కేంద్రంలో హత్నూర మండల పార్టీ అధ్యక్షుడు రాంచంద్రారెడ్డి నేతృత్వంలో వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావడంతో మండల కేంద్రం గులాబీ మయంగా మారింది

## కాంట్రాక్టర్ నిర్లక్ష్యం..

# అధికారుల అలసత్వం

### రైల్వే సైడ్ వాల్స్ నిర్వహణలో లోపం

- క్యూరింగ్ లేక పగుళ్ళు ఏర్పడే అవకాశం ?
- భవిష్యత్తులో ప్రమాదాలకు నిలయం
- పర్యవేక్షించని అధికారులు



4

తూప్రాన్ , సిరి న్యూస్: తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని పదో వార్డు వెంకటాపూర్ శివారులో రైల్వే గేట్ వద్ద మేడ్చల్ నుండి మన్మాడ్ వరకు రెండవ రైల్వే లైన్ మరమ్మతులు జోరుగా సాగుతున్నాయి. మరమ్మతులు చేసే క్రమంలో ముంపు ప్రాంతంలో అవసరమున్న చోట సైడ్ వాల్సును నిర్మించి రైల్వే లైన్ కు సరిపోను ఎత్తులో నిర్మాణాలు చేపడుతున్నారు. లక్షలు ఖర్చుపెట్టి నిర్మిస్తున్నారు గానీ ఇక్కడ పర్యవేక్షణ లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది, కట్టడం కడుతున్నా వాటర్ క్యూరింగ్ మాత్రం చేయడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.



## నిరుద్యోగ యువతకు వరం

# రాజిరెడ్డి జాబ్ మేళా

- నర్సాపురంలో రెండో విడత కార్యక్రమం దిగ్విజయం
- అపూర్వ స్పందన.. 600 మంది యువత హాజరు
- 200 మందికి నియామక పత్రాలు
- యువత భవిష్యత్తే నా ప్రాధాన్యత: ఆవుల రాజిరెడ్డి

4

# ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు

- హత్నూరలో పార్టీ శ్రేణుల భారీ హంగామా
- కేకులు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు
- బాణాసంచా మోతలతో మార్మోగిన పురవీధులు




**హత్నూర, ఏప్రిల్ 05 (సిరి న్యూస్):** మాజీ మంత్రి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి జన్మ దిన వేడుకలు ఆదివారం నియోజకవర్గవ్యాప్తంగా ఘ నంగా జరిగాయి. అందులో భాగంగా హత్నూర మండల కేంద్రంలో హత్నూర మండల పార్టీ అధ్యక్షుడు రాంచంద్రారెడ్డి నేతృత్వంలో వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యక ర్తలు పెద్ద ఎత్తున తరలిరావడంతో మండల కేంద్రం గులాబీ మయంగా మారింది. ఈ సందర్భంగా మండ ల అధ్యక్షుడు రాంచంద్రారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణు లు భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యకర్తల కేరింతలు, బాణసంచా మోతలతో హత్నూర పురవీధులు మారుమోగాయి. ఒకరికొకరు మిఠాయి లు తినిపించుకుంటూ, తమ ప్రియతమ నాయకురా లికి శుభాకాంక్షలు తెలుపుతూ సంబరా లు చేసుకు న్నారు. సునీతా లక్ష్మారెడ్డి గారి నాయకత్వం నియోజక వర్గానికి ఎంతో అవసరమని ఈ సందర్భం గా నాయకులు కొనియాడారు. ఈ వేడుకల్లో మండలం



లోని సర్పంచులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీ లు, మాజీ జెడ్పీటీసీలు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. క్షేత్రస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఉన్న కీలక నాయకులందరూ ఈ సంబరాల్లో పాలుపంచుకోవడం విశేషం. ప్రతి గ్రామం నుంచి కార్యకర్తలు స్వచ్ఛందం గా తరలివచ్చి, తమ నాయకురాలి పట్ల ఉన్న అచంచ లమైన అభిమానాన్ని చాటుకున్నారు. పార్టీ శ్రేణుల మధ్య ఈ వేడుక సమన్వయాన్ని, బలాన్ని నింపింది. మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని మండల అధ్యక్షుడు రాంచంద్రారెడ్డి మాట్లాడు తూ.. సునీతా లక్ష్మారెడ్డి గారు నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని ప్రశంసించారు. ఆమె రాబోయే రోజుల ఆమె రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవు లను అలంకరించాలని, ప్రజా సేవలో నిరంతరం కొన సాగాలని ఆకాంక్షించారు. భగవంతుడు ఆమెకు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని కోరుకుంటూ, నియోజకవర్గ ప్రజలందరి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మండల అధ్యక్షులు రామచంద్ర రెడ్డి, నరసింహారెడ్డి, పొట్ల చెరువు శివశం కర్ రావు, ఆంజనేయులు, పండుగ రవికుమార్, వీరేశం గౌడ్, అంబటి అర్జున్, కృష్ణ, సర్పంచులు నల్లోల్ల ఎల్లయ్య,రమేష్, మల్లేష్, శోభారాణి, ఇబ్రహీం, మాణిక్య రెడ్డి, మధు, నరేందర్, జగన్ రెడ్డి, సురేష్‌గౌడ్, అనంతరామిరెడ్డి, మేరాజ్, చెక్క రాజు, కొండగళ్ల రవి, ప్రభు, నల్లోల్ల నగేష్, మన్నె వెంకటేష్ పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో సునీత లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు

**వెల్దుర్తి,ఏప్రిల్ 05, (సిరి న్యూస్ ):** వెల్దుర్తి మండల కేంద్రంలో బిఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన కార్యక్రమాలను ప్రశం సించారు. ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఎల్లప్పుడూ ప్రజలతో మమేకమై, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ముందుకు సాగుతున్నారని కొనియా డారు. ఆమె ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరు పుకోవాలని ఆకాంక్షిస్తూ, ఆయురారోగ్యాలతో పాటు రాజకీయంగా మరింత ఉన్నత శిఖరాలకు చేరాలని అభిలషించారు. ప్రజల మన్ననలు పొందిన ప్రియతమ నాయకురాలు సునీత లక్ష్మారెడ్డి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్ గౌడ్, కృష్ణ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, అశోక్ గౌడ్,పడిగే నర్సింలు, రమేష్ చందర్ గుప్తా,మండల పార్టీ ఉపాధ్యక్షుడు శాఖరం శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.



# ఘనంగా సునీతా రెడ్డి జన్మదినం

## ఘనంగా నిర్వహించిన నాయకులు కార్యకర్తలు



**నర్సాపూర్ మార్చి 05. ( సిరి న్యూస్)** నర్సాపూర్ శాసనసభ్యులు ప్రజా నాయకురాలు సునీతా లక్ష్మారెడ్డి జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే దైవ దర్శన నిమిత్తం వేరే రాష్ట్రానికి వెళ్లడంతో ఆదివారం ఎమ్మె ల్యే క్యాంప్ కార్యలయంలో ఎమ్మెల్యే కుమారుడు శశిధర్ రెడి తో కలిసి టిఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆమె జన్మదిన సందర్భంగా ప్రభుత్వంలో దవాఖాన లో టిఆర్ఎస్ నాయకులు కౌన్సిలర్లు రోగులకు పం డ్లు పంపిణి చేశారు. పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవా దాలు ఎమ్మెల్యే తెలియజేశారు. మీ అందరి ప్రేమ, ఆదరణ, ఆశీస్సులు నాకు మరింత శక్తిని, ఉత్సాహాన్ని ఇస్తున్నాయి. అని ప్రజల ఆశీస్సులతోనే నేను ప్రజాసేవలో మరింత ముందుకు పోయి కట్టు బాటుతో ఉంటానని అన్నారు గజ్వేల్ లో కేసీఆర్ క్యాంప్ కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణులు జరిపిన దాడిని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను అని ప్రజా స్వామ్య వ్యవస్థలో ఇలాంటి ఘటనలు జరగడం అత్యంత దురదృష్టకరం అపసహ్యకరం అని అన్నారు. ప్రజల సమస్యలను తెలియజేసి ప్రదేశా లపై దాడులు జరగడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం.అని రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడ డంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది దాడులు, విధ్వం సాలు పెరుగుతుండటం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శ నం అన్నారు. రా ష్ట్రాన్ని దశాబ్ద కాలం సమర్థవంతంగా పరిపాలించిన కేసీఆర్ క్యాంప్ కార్యాలయానికే రక్షణ కల్పించలేని పరిస్థితి ఏర్పడటం దురదృష్టకరం. పోలీసులు తక్షణమే స్పందించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజాస్వా మ్యాన్ని కాపాడుతూ శాంతి భద్రతలను పటిష్టం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.








# తెల్లాపూర్‌లో అక్రమ షెడ్ల రాజ్యం!

## అధికారుల భారీ వసూళ్ళు..?

కొందరు వ్యాపారుల నుంచి భారీగా డబ్బులు వసూలు చేసి అక్రమ నిర్మాణాలకు అధికారులు తమ సొంత అనుమతులు ఇస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. షెడ్ల నిర్మాణం ఒక్కొక్కటికి లక్షల రూపాయల లావాదేవీలతో జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో కూల్చివేసిన షెడ్లు మళ్లీ నిర్మాణం కావడం వెనుక ఎవరి ఆశీర్వాదం ఉందో అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రాజకీయ నాయకుల ఆశ్రయం ఉందా అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. తెల్లాపూర్‌లో జరుగుతున్న అక్రమ షెడ్ల వ్యవహారం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం స్పందించి వెంటనే చర్యలు తీసుకుంటుందా.. లేక ఇదే పరిస్థితి కొనసాగుతుందా అన్నది చూడాల్సి ఉంది.



### షెడ్ల పేరిట భారీ దందా.. అధికారుల మౌనం

- కుప్పలు తెప్పలుగా అక్రమ భారీ షెడ్లు
- ఒక్కోటి 500 నుంచి 1000 గజాల్లో నిర్మాణాలు
- అధికారుల జేబులు నిండి.. ప్రభుత్వ ఆదాయానికి గండి
- కూల్చివేతల నాటకం.. మళ్లీ నిర్మాణాలు
- హెచ్ఎండీఏ పర్మిషన్ అంటూ అధికారుల వాదనపై అనుమానాలు
- రాజకీయ అండదండలపై అనుమానం

**రామచంద్రపురం, ఏప్రిల్ 5(సిరి న్యూస్):** తెల్లాపూర్ ప్రాంతంలో ఎక్కడపడితే అక్కడ భారీ అక్రమ షెడ్ల నిర్మాణాలు విపరీతంగా పెరుగుతున్నాయి. ముఖ్యంగా జనావాసాల మధ్యలో, కమర్షియల్ జోన్లలో, ప్రధాన రహదారుల పక్కన కుప్పలు తెప్పలుగా షెడ్లు నిర్మించబడుతున్నా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఒక్కో షెడ్‌ను 500 నుంచి 1000 గజాల విస్తీర్ణంలో నిర్మిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. భారీ స్థాయిలో నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం మరింత అనుమానాలకు తావిస్తోంది. అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం గండిపడుతుండగా, కొందరు అధికారుల జేబులు మాత్రం నిండుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో అధికారులు తూతూ మంత్రంగా కొన్ని అక్రమ షెడ్లను కూల్చివేసినప్పటికీ, అదే ప్రదేశాల్లో మళ్లీ నిర్మాణాలు జరగడం స్థానికులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. అధికారుల కళ్ల ముందే నిర్మాణాలు జరుగుతున్నా, ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక కారణాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కూల్చివేతలు కేవలం చూపు కోసం మాత్రమే చేస్తున్నారా అనే విమర్శలు వినిపిస్తున్నాయి.







### పర్మిషన్ ఉందంటూ దబాయింపు...

అక్రమ షెడ్ల నిర్మాణం గురించి స్థానికులు అధికారులను ప్రశ్నిస్తే హెచ్ఎండీఏ పర్మిషన్ ఉందని సమాధానం ఇస్తున్నట్లు సమాచారం. అయితే షెడ్లకు హెచ్ఎండీఏ నుంచి అనుమతులు ఇస్తారా అనే ప్రశ్న ఇప్పుడు పెద్ద చర్చగా మారింది. సాధారణంగా తాత్కాలిక షెడ్లకు హెచ్ఎండీఏ అనుమతి ఉండదని పట్టణ ప్రణాళిక నిపుణులు చెబుతున్నారు. దీంతో అధికారుల సమాధానాలపై మరింత అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రధానంగా రోడ్డు పక్కన, కమర్షియల్ ఏరియాల్లో నిర్మిస్తున్న షెడ్లు ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించడంతో పాటు భవిష్యత్తులో ప్రమాదాలకు దారి తీసే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అగ్నిప్రమాదాలు, అత్యవసర సేవలకు ఆటంకం కలిగే ప్రమాదం ఉందని కూడా చెబుతున్నారు.

# కాంట్రాక్టర్ నిర్లక్ష్యం.. అధికారుల అలసత్వం

## రైల్వే సైడ్ వాల్స్ నిర్వహణలో లోపం

- క్యూరింగ్ లేక పగుళ్ళు ఏర్పడే అవకాశం ?
- భవిష్యత్తులో ప్రమాదాలకు నిలయం
- పర్యవేక్షించని అధికారులు

**తూప్రాన్ ఏప్రిల్ 5 సిరి న్యూస్** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని పదో వార్డు వెంకటాపూర్ శివారులో రైల్వే గేట్ వద్ద మేడ్చల్ నుండి మన్మాడ్ వరకు రెండవ రైల్వే లైన్ మరమ్మతులు జోరుగా సాగుతున్నాయి. మరమ్మతులు చేసే క్రమంలో ముంపు ప్రాంతంలో అవసరమున్న చోట సైడ్ వాల్సును నిర్మించి రైల్వే లైన్ కు సరిపోను ఎత్తులో నిర్మాణాలు చేపడుతున్నారు. లక్షలు ఖర్చుపెట్టి నిర్మిస్తున్నారు గానీ ఇక్కడ పర్యవేక్షణ లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది, కట్టడం కడుతున్నా వాటర్ క్యూరింగ్ మాత్రం చేయడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ



కట్టడాలు శాశ్వతంగా నిలుస్తాయా, అర్ధాంతరంగా కూలిపోతాయా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రైల్వే లైన్ పూర్తయి అందుబాటులోకి వచ్చిన తరువాత రైలు ప్రయాణ సమయంలో వేగానికి వాటర్ క్యూరింగ్ సరిగా లేనందున క్రాక్స్ వచ్చి ఏదైనా ప్రమాదం, ప్రాణ నష్టం జరిగితే బాధ్యులు ఎవరని ప్రశ్ని



స్తున్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి నిదర్శనంగా పనులు కొనసాగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. పర్యవేక్షణ అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. చిన్నపాటి నిర్మాణం చేస్తేనే రెండు, మూడు రోజులు క్యూరింగ్ చేయడం పరిపాటి. లక్షల రూపాయలతో నిర్మిస్తు న్న భారీ గోడల నిర్మాణానికి కంటి తుడుపులాగా తట్టు సంచులపై కొద్దిపాటి నీళ్ళతో సరిపెడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి క్యూరింగ్ సక్రమంగా చేయాలని ప్రజలు కోరుతున్నారు.







# నిరుద్యోగ యువతకు వరం 'రాజిరెడ్డి జాబ్ మేళా'

- నర్సాపురంలో రెండో విడత కార్యక్రమం దిగ్విజయం
- అపూర్వ స్పందన.. 600 మంది యువత హాజరు
- 200 మందికి నియామక పత్రాలు
- యువత భవిష్యత్తే నా ప్రాధాన్యత: ఆవుల రాజిరెడ్డి

**నర్సాపురం, ఏప్రిల్ 05 (సిరి న్యూస్):** నిరుద్యోగ యువత కలలకు బాటలు వేస్తూ, వారికి ఉపాధి మార్గాలను చూపే లక్ష్యంతో నర్సాపురం పట్టణంలో నిర్వహించిన రెండవ విడత మెగా జాబ్ మేళా అపూర్వ స్పందనతో విజయవంతమైంది. నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ ఆవుల రాజిరెడ్డి నేతృత్వంలో పట్టణంలోని శ్రీ సాయి కృష్ణా గార్డెన్స్ వేదికగా ఈ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. శనివారం ఉదయం నుంచే నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి యువతీ యువకులు పెద్ద ఎత్తున వేదిక వద్దకు చేరుకున్నారు. సుమారు 600 మందికి పైగా అభ్యర్థులు తమ విద్యార్హత ధ్రువపత్రాలతో ఈ జాబ్ మేళాకు హాజరయ్యారు. ఐటీ, ఫార్మా, బ్యాంకింగ్, రిటైల్ మరియు మ్యానుఫ్యాక్చరింగ్ వంటి విభిన్న రంగాలకు చెందిన ప్రముఖ కంపెనీలు ఈ మేళాలో పాల్గొని అభ్యర్థుల ప్రతిభను పరీక్షించాయి.





### యువత ఉపాధే నా లక్ష్యం: ఆవుల రాజిరెడ్డి

ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ.. 'నియోజకవర్గంలోని యువత చదువు పూర్తయ్యాక ఉద్యోగాల కోసం పక్క ఊర్లకు, రాష్ట్రాలకు వెళ్లి ఇబ్బంది పడకూడదన్నదే నా సంకల్పం. వారికి స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పించడం నా బాధ్యతగా భావిస్తున్నాను' అని తెలిపారు. మొదటి విడత విజయవంతం కావడంతో, మరింత ఉత్సాహంతో రెండో విడతను నిర్వహించామని, భవిష్యత్తులో మరిన్ని భారీ జాబ్ మేళాలను ఏర్పాటు చేసి వేలాది మందికి లబ్ధి చేకూరుస్తామని ఆయన హామీ ఇచ్చారు. సొంత నియోజకవర్గంలోనే ఇలాంటి చక్కని అవకాశం కల్పించినందుకు జాబ్ మేళాకు హాజరైన యువతీ యువకులు ఆవుల రాజిరెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు.




### 200 మందికి తక్షణ నియామక పత్రాలు

పలు దఫాలుగా జరిగిన ఇంటర్వ్యూల అనంతరం కంపెనీల ప్రతినిధులు అభ్యర్థుల నైపుణ్యాలను బట్టి వారి ని ఎంపిక చేశారు. ఈ మెగా డ్రైవ్‌లో మొత్తం 200 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికై తక్షణ నియామక పత్రాలను అందుకున్నారు. వీరికి తోడుగా మరో 150 మంది అభ్యర్థులను తదుపరి రౌండ్ల కోసం షార్ట్‌లిస్ట్ చేశారు. ఒకే వేదికపై ఇన్ని కంపెనీలు అందుబాటులోకి రావడంతో నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

# కదిలిన యంత్రాంగం

సిరి కథనానికి స్పందించిన అధికారులు


సిరి
అద్దె భవనము.. అరకొర వసతులు




**వెల్దుర్తి,ఏప్రిల్ 05 (సిరి న్యూస్):** అద్దె భవనం అరకొర వసతులు ఆరెగూడెం గ్రామపంచాయతీలో అని ఏప్రిల్ ఒకటవ తేదీన సిరి వార్త పత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన అధికారులు వెల్దుర్తి మండలం లోని ఆరెగూడెం గ్రామంలో స్లాబ్ దశలో ఆగిపోయిన గ్రామపంచాయతీ భవనాన్ని అధికారులు సదర్ కాంట్రాక్టర్ చే తిరిగి పున ప్రారంభించారు. ఇట్టి విషయమై ఆరెగూడెం గ్రామ సర్పంచ్ చైతన్య రెడ్డిని వివరణ కోరగా ఇప్పటికైనా అధికార వర్గం స్పందించి ఇట్టి భవనాన్ని నిర్మాణం తొందరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తేవాలి అని అధికారులను కోరారు. అలాగే ఇట్టి విషయాన్ని అధికారులకు అలాగే ప్రజలకు వారధిగా పనిచేస్తూ నిరంతరం ప్రజ సమస్యలను తెలియజేస్తున్న సిరి పత్రికకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# గుమ్మటాల పరిరక్షణకు ప్రహరీ గోడ పనులకు శంకుస్థాపన



**రామ చ ంద్రపుర ం, ఏప్రిల్ 05, ( సిరి న్యూస్ ):** సర్వమతాల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం పటాన్‌చెరు డివిజన్‌లోని చారిత్రక గుమ్మటాల పరిరక్షణ కోసం రూ.36 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న ప్రహరీ గోడ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పురాతన దేవాలయాలు, మసీదులు, చర్చిల పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, గూడెం మధుసూదన్ రెడ్డి, నర్రా బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయడం అభినందనీయం: ఎమ్మెల్యే జీఎంఆర్



**రామ చ ంద్రపుర ం, ఏప్రిల్ 05, ( సిరి న్యూస్ ):** మున్సిపల్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గెలిచిన వెంటనే అమలు చేయడం అభినందనీయమని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు కౌన్సిలర్ సుల్తాన్పురం ఈశ్వరమ్మ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఏర్పాటు చేసిన రూ.2కే మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఆదివారం ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు బీఆర్ఎస్ పార్టీపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టేలా పనిచేయాలని సూచించారు. త్వరలో మున్సిపల్ పరిధిలో రూ.15 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుమలత, మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

- ఎమ్మెల్యే జీఎంఆర్

**రామచంద్రపురం, ఏప్రిల్ 05, ( సిరి న్యూస్ ):** డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆదివారం పటాన్‌చెరు పట్టణంలోని ఆయన కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే జీఎంఆర్ స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో సామాజిక న్యాయం, సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహానేత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.






# భెల్‌లో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**రామచంద్రపురం, ఏప్రిల్ 05, ( సిరి న్యూస్ ):** బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ బీహెచ్ఈఎల్ టౌన్షిప్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీహెచ్ఈఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వై. శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం హెచ్ఆర్ సంధ్యాకర్, బిగన్న, వినోద్, రహమాన్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# 29 టన్నుల రేషన్ బియ్యం పట్టివేత



**తూప్రాన్ ఏప్రిల్ 5 సిరి న్యూస్** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని టోల్ ప్లాజా వద్ద ఆదివారం రోజు ఉదయం వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా హైదరాబాద్ నుండి గుజరాత్ వైపు వెళ్తున్న లారీ AS 25AC 9837 నెంబర్ గల లారీలో ఎలాంటి అనుమతులు లేకుండా 29 టన్నుల రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న లారీని గుర్తించి పట్టుకొని సిజ్ చేసి తూప్రాన్ పోలీస్ స్టేషన్ కు తరలించి సివిల్ సప్లై అధికారులకు అప్పగించి లారీ యజమాని డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్టు తూప్రాన్ ఎస్ఐ గంగరాజు తెలిపారు

# బాబు జగ్జీవన్ రామ్ కి ఘన నివాళులు



**రామచంద్రపురం, ఏప్రిల్ 05, ( సిరి న్యూస్ ):** బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా రామచంద్రపురం డివిజన్ రైల్వే ట్రాక్ సమీపంలో నిర్వహించిన వేడుకల్లో పటాన్‌చెరు నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, మాజీ ఎంపీటీసీ కుమార్ గౌడ్, పరమేశ్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇసుక వాహనాలు సీజ్



**( సిరి న్యూస్) కొండాపూర్,** : అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక వాహనాలను ఆదివారం కొండాపూర్ పోలీసులు సీజ్ చేశారు. రెవెన్యూ అధికారుల ఫిర్యాదు మేరకు గారకుర్తి వాగులో నుంచి జెసిబి సహాయంతో ఐదు ట్రాక్టర్లతో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారు. రెవిన్యూ పోలీసు సిబ్బంది ఇసుకను తరలిస్తున్న వాహనాలను కొండాపూర్ పోలీసులు తరలించి సీజ్ చేశారు.